
జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
ఆదివారం 14 12 2025
సంపుటి 1 సంచిక 23
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



## ఐదుగురు డ్రగ్స్ పెడ్లర్స్ అరెస్టు.



దశ, హైదరాబాద్:హెచ్ న్యూ టీమ్, టాస్క్ ఫోర్స్, లంగర్ హౌస్ పోలీసుల జాయింట్ ఆపరేషన్లో డ్రగ్స్ పట్టుకున్నాము. ఆపరేషన్లో అంతర్రాష్ట్ర హాష్ ఆయిల్ నిందితుడు సహా మొత్తం 5 మంది అరెస్ట్

4

## రాహుల్ గాంధీకి రేవంత్ ఘన స్వాగతం.



దశ, హైదరాబాద్:హైదరాబాద్ వచ్చిన లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు.

4

# పంచాయితీల్లో పట్టు నిరూపించుకున్న గులాబీ

### మూడో స్థానానికి పరిమితమైన కమలం
### ఇండిపెండెంట్ల కంటే తక్కువ స్థానాలు

**దశ, హైదరాబాద్:**

అంత అన్నారు. ఇంత అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అంతా తమదే అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉండి..రాష్ట్రస్థాయిలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, పైగా ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నా..పంచాయతీ పోరులో మాత్రం సత్తా చాటడంలో కమలం లెక్కలు తారుమారయ్యాయట. ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ ఒకటి అనుకుంటే రిజల్ట్ మరోలా వచ్చిందన్న టాక్ వినిపిస్తోంది. మెజారిటీ గ్రామ పంచాయతీల్లో బీజేపీ మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థులు అసలు బరిలోనే లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందట.కొన్ని చోట్ల పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు పోటీలో ఉన్నా..పదుల సంఖ్యలోనే ఓట్లు రావడం కూడా చర్చకు దారితీస్తోంది. మరి కొన్నిచోట్ల బీజేపీ సానుభూతిపరులు, కార్యకర్తలు, హిందుత్వవాదుల ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లోపంతోనే సర్పంచ్ పదవులను గెలుచుకోలేకపోయామని క్యాడర్ మదనపడుతోందట. పల్లెల్లో పార్టీ బలపడేందుకు ఉపయోగపడే వార్డు మెంబర్, సర్పంచ్ ఎన్నికలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అంత సీరియస్ తీసుకోలేదని అసంతృప్తితో రగిలిపోతున్నారట.మామూ లుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీదే అప్పర్ హ్యాండ్ ఉంటుంది. అందుకు తగ్గట్లే ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్

మిగతా 4వ పేజీలో



# తెలంగాణ ఈజ్ రైజింగ్.. కమ్ జాయిన్ ద రైజ్..

*ఎన్నో రోజులుగా ఉత్కంఠగా ఎదురుచూసిన ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటినా క్లెప్టెన్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం మైదానంలో క్రీడాభిమానులను ఉర్రూతలూగించింది. మెస్సీ స్టేడియంలోకి అడుగుపెట్టడం నుంచి ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్-9 టీమ్ తరపున ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గోల్ సాధించి హైలైట్‌గా నిలిచారు.*

- మెస్సీ నీ సాధారంగా ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.
- ఉప్పల్‌లో మైదానంలో క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన మెస్సీ
- అతిధిగా హాజరైన రాహుల్ గాంధీ.

**దశ, హైదరాబాద్ :**

ఫుట్‌బాల్ దిగ్గజాలు రోడ్రిగో డి పాల్ (అర్జెంటీనా), లూయిస్ సువారెజ్ (ఉరుగ్వే) లతో కలిసి హైదరాబాద్ చేరుకున్న మెస్సీ స్టేడియంలో అడుగుపెట్టినప్పటి నుంచి చివరి వరకు గ్యాలరీలో ఉన్న క్రీడాభిమానులకు అభివాదం చేస్తూ వారిలో జోష్ నింపారు. ప్రారంభంలో సింగరేణి ఆర్ఆర్ 9 టీమ్‌కు, అపర్ణ ఆల్ స్టార్స్ టీమ్‌కు మధ్యన సాగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను మెస్సీ ఆసక్తిగా తిలకించారు. ఉత్తేజంగా సాగిన ఈ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్9 టీమ్ 40 గోల్స్‌తో విజయం సాధించింది. ఆర్ఆర్ టీమ్ తరపున మధ్యలో చేరిన రేవంత్ రెడ్డి నాలుగో గోల్ సాధించినప్పుడు అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. అతిధిగా హాజరైన రాహుల్ గాంధీ ఈ మ్యాచ్ జరుగుతున్నంత సేపు గ్యాలరీ నుంచి తిలకించారు.

4వ పేజీలో

### విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట
# పాయిజన్ 2047



### యాడ్లలో తెలంగాణ రైసింగ్ .. హాస్పిటల్స్ లో విద్యార్థులు ఫాలింగ్.
### మెస్సీతో ఫుట్ బాల్ ఆడేందుకు కోట్లు ఖర్చు పిల్లలకు మాత్రం తిండి పెట్టడం లేదు.
### కింగ్ కోఠి ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు.

**దశ, హైదరాబాద్;**
బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్ ఉన్నారు. విద్యార్థులకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ రావు గారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, రాహుల్ గాంధీ పర్యటనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారు. మొన్న షామీర్ పేట్ లో బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్ కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్ లోని చందు నాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు ఆసుపత్రిలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు.రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047 గా మారింది. పిల్లల పాలిట పాయిజన్ గా మారిన రేవంత్ రెడ్డి.
నీకు నిజాయితీ

మిగతా 4వ పేజీలో

# తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

- దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం.
- గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి




4వ పేజీలో

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

**లెక్కింపు సమయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి**
**ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు**



తెలంగాణం,కామేపల్లి (డిసెంబర్ 13) : రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసులు కోరారు. కామేపల్లి మండలంలో ఆదివారం పంచాయితీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన

మిగతా 4 లో



## రేవంత్ హయాంలో ఇంటర్ విద్యకు మహర్దశ.

దశ, హైదరాబాద్;
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హయాంలోనే ఇంటర్విద్యకు మహర్దశ వచ్చిందని

4

# గ్రేటర్ లో పునర్విభజన లొల్లి..

### సినిమాలో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలు చేసి పంచుకున్న సీన్.
### ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరణ




**దశ, హైదరాబాద్:**

సినిమాలో ఏదో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలుముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్‌లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోపణలు వస్తున్నాయి. గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యంలోకి వచ్చింది. వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి

మిగతా 4 లో

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
14-12-2025
WWW.DASHANEWS.COM



## కొండపైన పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఆలయ ఈవో వెంకట్రావు


**దశ , యాదగిరిగుట్ట:** ఈఓ కొండపైన పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ విధానాన్ని సమీక్షించారు. అనంతరం ఇట్టి సిసి కెమెరాల నందు బస్ స్టాండ్ ప్రాంతం మరియు ప్రసాద వితరణ జరుగుతున్న ఆలయ ఎగ్జిట్ ద్వారం ప్రాంతం పర్యవేక్షించారు.ఈ ప్రాంతాల్లో భక్తుల రద్దీ నియంత్రణ ఏర్పాట్లను గమనించి, అక్కడ ఉన్న సమస్యలను గుర్తించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సజావుగా దర్శనం మరియు ప్రసాద వితరణ జరిగేలా సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.జారీ చేసిన ఆదేశాలను తక్షణమే అమలు చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు.

## ఆలయంపై డ్రోన్ ఎగరవేసిన వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు



**దశ , యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కొండపైన ఒక డ్రోన్ ఎగురుతున్నట్లు గుర్తించబడి వెంటనే ఆ డ్రోన్‌ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ విషయమై కేసు నమోదు చేయుటకు అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి.ఈ విషయంలో తెలియజేయునది, దేవస్థానం కొండపై ప్రాంతం నో ఫ్లయింగ్ జోన్ గా పరిగణించబడుతుంది. ఆలయ కొండపై మరియు పరిసర ప్రాంతాలలో డ్రోన్‌లను ఎగరవేయడం మరియు డ్రోన్‌ల ద్వారా షూటింగ్ చేయడం కఠినంగా నిషేధించబడింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.దేవస్థానం భద్రత, శాంతి భద్రతలు మరియు ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకొని, అందరూ ఈ విషయమును తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆండాళ్ అమ్మ ఉంజలి సేవోత్సవం



**దశ, యాదగిరిగుట్ట:** శ్రీ స్వామి వారి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు జరిపించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## మద్యంతో పట్టుబడ్డ బిఆర్ఎస్ నాయకుడు

❖ *10 వేల విలువ గల మద్యం పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు*



**దశ, ఎల్లారెడ్డిపేట:** అక్రమంగా మద్యం తరలిస్తున్న ఎల్లారెడ్డిపేటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు.. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాధ రమేష్ తన ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న సుమారు పది వేల ఐదు వందల రూపాయల విలువ చేసే 48 బాటిల్ల మద్యంను సీజ్ చేసి స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. బాధ రమేష్ పై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించిన ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్. ఎల్లారెడ్డిపేటలో మద్యంతో బిఆర్ఎస్ నాయకుడు పట్టుబడడంతో సంచలనం సృష్టించింది.

# ఎన్నికల్లో ఎన్నో సిత్రాలు..


❖ *డబ్బులు తీసుకొని ఓటు వేయలేదని రచ్చ*



**దశ, హైదరాబాద్:** మూడు విడతల పంచాయతీ ఎన్నికల సమరంలో మొదటి విడత పూర్తయింది. గెలిచిన వాళ్లు గెలిచారు. ఓడిన వాళ్లు ఓడారు. అయితే గెలిచిన వాళ్లు డబ్బులు ఖర్చయ్యాయని ఇంటికెళ్లి తలుపులేసుకుని ఏడుస్తున్నారో లేదో కానీ ఎన్నికను సీరియస్ గా తీసుకుని డబ్బులు కూడా పంచి ఓడిపోయిన వారి పరిస్థితి ఘోరంగా ఉంది. తమ గ్రామంలో వారు డబ్బులు తీసుకుని కూడా తమకు ఓట్లేయలేదని తెలిసి వారు పూర్తిగా మథనపడిపోతున్నారు. బహిరంగంగానే ఏడుస్తున్నారు. కొంత మంది తమ డబ్బులు తమకు వెనక్కి ఇచ్చేయాలని తాము పంచిన వారి దగ్గరకుపోయి డిమాండ్ చేస్తున్నారు. పలు చోట్ల పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచి పోటీ చేసిన ఒక సర్పంచి అభ్యర్థులు, ఓడిపోయిన తర్వాత అదే డబ్బులను తిరిగి వసూలు చేసుంటున్న ఘటనలు జరుగుతున్నాయి. నార్కట్ పల్లిలో ఓ గ్రామంలో ఓ పార్టీ మద్దతుదారు పోటీ చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు పంచాడు. కానీ, ఫలితాల్లో ప్రత్యర్థి ఏకంగా 450 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. ఇది చిన్నతేడా కాదు. దాదాపుగా 70 శాతాకానిపైగా జనం ప్రత్యర్థికి ఓట్లేశారు. అంత శాతం మందికి ఈ అభ్యర్థి డబ్బులు పంచాడు. అందుకే గ్రామంలోని ఇంటింటికీ తిరిగి దేవుడి ఫోటో పట్టుకొని విలపించాడు. "మీరు నాకు ఓటు వేస్తే దేవుడి మీద ప్రమాణం చేసి చెప్పండి. లేదంటే, నేను మీకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వండి అని ఓటర్లను వేడుకున్నాడు. ఆయన ఏడుపును చూసి చాలా మంది తిరిగి ఇచ్చేశారు. 50 లేదా 60 ఓట్ల తేడాతో ఓడిపోతే మాకు డబ్బులు అడగకపోయేవాళ్లమే. కానీ, 450 ఓట్ల మెజార్టీతో ఓడిపోయినందుకు తిరిగి అడుగుతున్నాము. ఓటర్లు మోసం చేశారని వాళ్ల వాదన. కానీ రాజకీయాల్లో డబ్బులు తీసుకుంటే ఓట్లేస్తారని కాదు. ఇప్పుడు అన్నిపార్టీల వారూ డబ్బులు ఇస్తున్నారు. ఓటర్లు తమకు ఇష్టమైన వారికి వేస్తున్నారు. ఆ సూక్ష్మాన్ని రాజకీయ నేతలు అర్థం చేసుకోలేకపోతున్నారు.

# మెస్సీ బెంగాల్ టూర్‌లో ఉద్రిక్తత

❖ *20 నిమిషాల్లో పూర్తయిన టూర్*



**దశ, కోల్ కత్తా:** ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా ఆటగాడు లియోనెల్ మెస్సీ ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నారు. శనివారం ఉదయం లియోనెల్ మెస్సీ కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియానికి చేరుకోగా, కొద్దిసేపటికే అక్కడ సంబరాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. వేల రూపాయలు పెట్టి టికెట్లు కొన్నా కూడా మెస్సీని చూడలేకపోతున్నామని ఫ్యాన్స్ ఫిర్యాదు చేశారు. చాలా మంది స్టేడియంలోకి వాటర్ బాటిల్స్ విసిరేశారు. కొందరు కుర్చీలను ఎత్తి పడేసి రచ్చ రచ్చ చేశారు. అర్జెంటీనాకు చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ 14 సంవత్సరాల తర్వాత భారత్ పర్యటనకు వచ్చాడు. మెస్సీతో పాటు ఉరుగ్వేకు చెందిన లూయిస్ సువారెజ్, అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ రోడ్రిగో డి పాల్ కూడా భారత్ వచ్చారు.ఈ ముగ్గురు రాత్రి 2:30 గంటలకు కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 11 గంటలకు 70 అడుగుల ఎత్తులో ఉన్న మెస్సీ విగ్రహాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ కూడా పాల్గొన్నారు. ఉదయం సాల్ట్ లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కోల్‌కతా పర్యటన అస్తవ్యస్తంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీని చూడలేకపోయిన అభిమానులు భద్రతా నిబంధనలను ఉల్లంఘించి మైదానంలోకి ప్రవేశించారు. ఈ గందరగోళం కారణంగా మెస్సీ కేవలం 22 నిమిషాల్లోనే సాల్ట్ లేక్ స్టేడియం నుండి బయటకు వెళ్లవలసి వచ్చింది. 'సిటీ ఆఫ్ జాయ్'లో ఫుట్‌బాల్ అభిమానులకు గుర్తుండిపోయే చెడు కలగా మారింది. అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సీని చూడటానికి 4,500 నుండి 10,000 రూపాయల వరకు చెల్లించి టిక్కెట్లు కొనుగోలు చేసిన అభిమానులు నిరాశతో బాటిల్స్ విసిరి సీట్లను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

## రాచకొండ పోలీసులను అభినందించిన డిజిపి బి. శివధర్ రెడ్డి

❖ *ఫుట్ బాల్ క్రీడాభిమానులకు ధన్యవాదాలు తెలియజేసిన డిజిపి*



**దశ, హైదరాబాద్ (ఉప్పల్):** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం నాడు జరిగిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ మ్యాచ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మరియు సిబ్బందిని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి శివధర్ రెడ్డి అభినందించారు. ఎలాంటి చిన్న లోటుపాట్లకు కూడా అవకాశం ఇవ్వకుండా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశారని, వారికి సహకరించిన ఇతర పోలీసు అధికారులను డిజిపి ప్రశంసించారు. ఈ సందర్భంగా డిజిపి శ్రీ బి. శివధర్ రెడ్డి స్వయంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, మెస్సీ మ్యాచ్ నేపథ్యంలో తాము భారీ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా, శనివారం ఉదయం కోల్‌కతాలో జరిగిన ఘటనతో అప్రమత్తమై, అక్కడ జరిగిన లోపాలు తెలుసుకుని, ఇక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని ఆయన వివరించారు.అభిమానులు ఎవరూ గ్రౌండ్ లోపలికి వెళ్లకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశామని డిజిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయంలో సహకరించిన ఫుట్‌బాల్ క్రీడాభిమానులకు, మెస్సీ అభిమానులకు కూడా డిజిపి బి. శివధర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## 'హిందూస్థాన్ ఫస్ట్- హిందూస్థానీ బెస్ట్

**దశ ఓయూ:** ముస్లిం రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో ఓయూలోని దూర విద్యా కేంద్రం ఆడిటోరియంలో శనివారం ఏక్ కౌమ్ ఏకే వతన్‌హిందూస్థాన్ అనే అంశంపై జాతీయ సింపోజియం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అక్తర్ ఆలీ పవిత్ర ఖురాన్ పఠనంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. దీనికి ముఖ్యతిథిగా ముస్లిం రాష్ట్రయ మంచ్ మార్గదర్శక్ డా. ఇంద్రేష్ కుమార్ హాజరై ప్రసంగించారు. బలమైన, శాంతియుత భారతదేశాన్ని నిర్మించడానికి ఐఖ్యత, జాతీయ గుర్తింపు, సమ్మిళిత అభివృద్ధి అవసరం అని సందేశాన్ని ఇచ్చారు. ముస్లిం సమాజం జాతీయ అభివృద్ధికి చురుకుగా దోహదపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా భారత ప్రభుత్వం ఎన్సీఎంఈఐ ఆఫిషియేటింగ్ చైర్మెన్ ప్రొ షాహిద్ అక్తర్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో విద్యా, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సాధికారత రంగాల్లో మైనార్టీ సంస్థల కీలక పాత్రను వివరించారు. కర్నాకట రాష్ట్ర అధ్యక్షులు, ఆల్ ఇండియా సూఫీ సజ్జద్నాషిన్ కౌన్సిల్ జనాబ్ సయ్యద్ అలీ జాకీ హుస్సేనీ, ప్రఖ్యాత ఆంకాలజీ సర్జన్ డా. మదీజ్ అహ్మద్ తాలికోటి. జామియా హమార్ జిస్ట్రార్ కల్నల్ తాహిర్ ముస్తాఫా, అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొ. పీఎఫ్ రహ్మమాన్ మాజీలు పాల్గొని మాట్లాడారు. దేశ ఐఖ్యత, శాంతి, సమ్మిళిత అభివృద్ధిపై సమిష్టి సంకల్పాన్ని ఈ సదస్సు పునర్ఘాటించింది. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రతినిధులు హాజరైనారు.

# ఎన్నికల్లో పోలీసుల పాత్ర చాలా కీలకం

❖ *ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపాలి*

❖ *సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పి నరసింహ*



**దశ, సూర్యాపేట:** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్ డిపార్ట్మెంట్ పాత్ర చాలా కీలకమైందని ఎస్పీ నర్సింహ అన్నారు. శనివారం పెన్ పహాడు మండల కేంద్రంలోని రైతు వేదికలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ. సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలి ఇతర శాఖలతో, ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంతో ఉండాలి అని సిబ్బందికి సూచించారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని అని కోరారు, సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి అని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను, ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్ఐ, విధులు నిర్వహణకు వచ్చిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిర మహిళల హక్కుల సాధికారతపై జాతీయ సదస్సు




**దశ, ఓయూ :** రాజ్యాంగపర హక్కులు హక్కులతోనే బదిర మహిళా సాధికారత సాధించగలమని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్ అన్నారు.ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ద డెఫ్ ( ఏఐఎఫ్డి ) మహిళా విభాగం అధ్యక్షురాలు ఉజ్జని జానకి సభా అధ్యక్షతన మొదటి బదిర మహిళల జాతీయ సదస్సు - 2025 సికింద్రాబాద్‌లోని సెంట్ అన్స్, తార్నాక లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పీపుల్ విత్ హియరింగ్ ఇంపైర్డ్ నెట్‌వర్క్ (పి హెచ్ ఐ ఎన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో భారతదేశంలోని 18 రాష్ట్రాల నుంచి 150 మందికి పైగా బదిర మహిళలు పాల్గొన్నారు. మాట వినికిడి లోపం గల మహిళల హక్కులు, నాయకత్వం, విద్య, ఉపాధి, భద్రత, అందుబాటు (ఆక్సిస్సిబిలిటీ) వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి."బదిర మహిళల హక్కుల సాధికారత" అనే ప్రధాన అంశంతో ఈ జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రారంభించిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, బదిర మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపై కూడా ఉందన్నారు.సంకేత భాష అందుబాటును పెంచాలని సూచించారు. ఏఐఫ్డి అధ్యక్షులు సునీల్ సహస్రబుద్ధే మాట్లాడుతూ బదిర మహిళల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయడం చారిత్రాత్మక అడుగని తెలిపరు వారి నాయకత్వాన్ని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. ఏఐఎఫ్డి ప్రధాన కార్యదర్శి రోషన్ కుమార్ మాట్లాడుతూ, బధిర మహిళల హక్కుల కోసం జాతీయ స్థాయిలో నిరంతర పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఎంపీడీవో అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు దివ్యాంగుల హక్కుల సాధనలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎన్ఏడి ఉపాధ్యక్షులు గీతా శర్మ చెవిటి మహిళలు స్వయం ఆధారితంగా ఎదగాల్సిన అవసరాన్ని వివరించారు.బదిర మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సవాళ్లపై వక్తలు దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రయ ఆకృతి డైరెక్టర్ బాబు, పిన్ ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణారెడ్డి, శోభ తదితరులు పాల్గొన్నారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..





## ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దశ, చిన్నంబావి:** చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ సీసీ మాధవ్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ.2389, బీ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ.2369 చెల్లించనున్నట్లు తెలిపారు. అదనంగా బోనస్‌గా క్వింటాల్‌కు రూ.500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారుల మోసాలకు గురి కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఐకేపీ ఆధ్వర్యంలో నేరుగా కొనుగోలు చేయడం వల్ల రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి వో ఏ నరసింహ మార్కం శాంతయ్య మహిళా సంఘం సభ్యురాలు శిరీష. జయంతి . పెదగాలెన్న. గ్రామ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన

❖ *జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్*

**దశ, హనుమకొండ:** హసన్‌పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, మండల పరిధిలోని గ్రామపంచాయతీల సంఖ్య, పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించిన పిఓలు, ఓపిఓలు హాజరయ్యారా లేదా, పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు, రూట్ల వారీగా వాహనాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లపై ఎంపీడీవో సుమన వాణి, మండల ప్రత్యేకాధికారి సంజీవ్‌రెడ్డిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ పేపర్లు సరిగా ఉన్నాయా లేదా అన్నదానిపై కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. రిజర్వ్‌లో ఉన్న పోలింగ్ సిబ్బందితో మాట్లాడి, ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం హసన్‌పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో జరగనున్నాయని తెలిపారు. ఈ ఐదు మండలాల్లో మొత్తం 73 గ్రామపంచాయతీలు, 694 వార్డులు ఉన్నాయని చెప్పారు. రెండో విడతలో ఐదు గ్రామపంచాయతీలలో సర్పంచ్, వార్డు, ఉపసర్పంచ్ స్థానాలు ఏకగ్రీవంగా నిర్ణయమయ్యాయని, మరో గ్రామంలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైందని వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో 67 సర్పంచ్ స్థానాలకు, 570 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. పెద్ద గ్రామపంచాయతీలలో కౌంటింగ్ ఆలస్యం కాకుండా ఎక్కువ కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న గ్రామపంచాయతీల్లో మూడు కౌంటింగ్ టేబుల్స్‌తో ఓట్ల లెక్కింపు చేపడతామని పేర్కొన్నారు. ధర్మసాగర్ గ్రామంలో ఏడు కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వరుస ఘటనలు

❖ తీవ్ర ఇబ్బందులు, అవస్థలు పడుతున్న విద్యార్థులు

❖ ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్




**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్.ఈ సందర్భంగా శనివారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి గురుకులంలో 22 మంది విద్యార్థులు, చంద్ర నాయక్ తండ పాఠశాలలో 44 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై వాంతులు, విరేచనాలతో ఆస్పత్రుల పాలయ్యారని తెలిపారు.

ఇవి యాదృచ్ఛిక ఘటనలు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గురుకులాలు విషాహార కేంద్రాలుగా మారాయని ఆరోపించారు. వరుస ఘటనల్లో పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా, ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థుల ప్రాణాలకంటే ఈ ప్రభుత్వానికి ఇంకేమైనా ముఖ్యమా? ఫుడ్ పాయిజన్ ఎందుకు జరుగుతోందన్న దానిపై ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని ముఖ్యమంత్రి వైఖరి సిగ్గుచేటని విమర్శించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గురుకుల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకులాలు అస్తవ్యస్తానికి, అవినీతికి, నిర్లక్ష్యానికి బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పేద పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ నేడు అదే ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని గురుకులాల్లో నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని, కఠిన తనిఖీలు చేపట్టాలని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని,పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని, విద్యార్థుల పక్షాన రోడ్డెక్కి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అరికెల వినయ్, కళ్యాణపు వినయ్, సామల శ్రీకర్, మేడిశెట్టి యశ్వంత్, కొండ వర్షిత్, కంకణాల సాయి తేజ, మహమ్మద్, మాగంటి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల వేళ పోలీసుల హై అలర్ట్

**దశ, కొమురం భీమ్ ఆసిఫాబాద్:** గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్ ఆదేశాల మేరకు దహేగావ్ లో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్‌లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయి. నేడు కౌటాల, చింతలమనేపల్లి, బెజ్జూర్, సిర్పూర్ (టి), దహెగాం, పెంచికల్పేట్ మండలాల్లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాపులు, బస్ స్టాండ్లు, వంతెనలు, గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రజా రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువుల గుర్తింపు, భద్రతా ప్రోటోకాల్స్, అత్యవసర



స్పందన చర్యలపై బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ నితిక పంత్ తెలిపారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రిజర్వ్ పోలీస్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ టీమ్స్‌తో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు చెప్పారు. రెండో విడత ఎన్నికల కోసం 862 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.



## ఫుట్ బాల్ మ్యాచ్ కోసం ప్రజాధనం

❖ *జల్సాలకు వాడుకుంటున్న సీఎం*

❖ *బీజేపీ ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి ధ్వజం*

**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీజేపీ ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత జల్సాల కోసం సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా తయారైంది. రెక్కలు ముక్కలు చేసుకొని, రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమించే సింగరేణి కార్మికుల సొమ్మును సీఎం తన జల్సాలకు వాడుతున్నారు," అని బీజేపీ ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి ధ్వజమెత్తారు.

నేడు జరగబోయే 'మెస్సీ వర్సెస్ మెస్త్రీ' ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఏకంగా రూ. 10 కోట్లతో ప్రజల సొమ్ముతో గ్రౌండ్ నిర్మించారు. కేవలం 10 నిముషాల మ్యాచ్ కోసం రూ. 100 కోట్ల సింగరేణి ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారు. హామీల అమలుకు డబ్బులు లేవు కానీ, రేవంత్ జల్సా మ్యాచ్‌లకు ఉన్నాయా?" అంటూ ప్రశ్నించారు. సింగరేణి నుంచి డబ్బును ఈ జల్సా మ్యాచ్‌కి మళ్లించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. "రెండు ఏండ్ల నుంచి కార్మికుల సమస్యలను పట్టించుకోరు కానీ, వారి పైసలు మీకు కావాలి," అని మండిపడ్డారు.

సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని మళ్లించడం మానుకొని, ఆ నిధులను వారి సంక్షేమం కోసం ఉపయోగించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు ఏర్పాటు: సింగరేణి కార్మికులకు తక్షణమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి. కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ: సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను జెన్కో, ట్రాన్స్‌కో మాదిరిగా రెగ్యులరైజేషన్ చేయాలి.

డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే పునరుద్ధరించాలి. "ఇవి కాదు అనుకుంటే, మీరు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలైనా నెరవేర్చండి," అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి నిధుల మళ్లింపు విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు ఒకే విధంగా ఉందని డా. అంజిరెడ్డి ఆరోపించారు. "ప్రజాధనం లూటీ ఎలా చేయాలో కాంగ్రెస్‌కు నేర్పిందే బీఆర్ఎస్ పార్టీ," అని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 తర్వాత సింగరేణి డీఎంఎఫ్‌టీ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్), సీఎస్ఆర్ నిధులను రాష్ట్ర అభివృద్ధి పేరుతో దొంగ జీవో నెం. 112 తీసుకువచ్చి, సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు, క్రికెట్ స్టేడియాలకు దారి మళ్లించిందని గుర్తు చేశారు.

## చిన్నస్వామిలో ఐపీఎల్ మ్యాచ్‌లు


బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం మరోసారి ఐపీఎల్ మ్యాచ్‌లతో కళకళలాడనుంది. ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటన తర్వాత వెలవెలబోయిన ఈ మైదానంలో మ్యాచ్‌ల నిర్వహణకు కర్నాటక ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రం నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లను తరలిపోనివ్వమని గతంలో స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తమ ప్రభుత్వం తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.




జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం, ఏకసభ్య కమిషన్ చిన్నస్వామి స్టేడియంలో భద్రతా లోపాలు ఉన్నాయని తీర్పునిచ్చింది. దీంతో పోలీసులు కర్నాటక క్రికెట్ సంఘానికి (కేఎస్‌సీఏ) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (NOC) ఇవ్వడానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం స్వతంత్ర సభ్యుడి నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం పావులు కదిపింది. కేఎస్‌సీఏకు అన్ని విధాలా సహకరిస్తూ, చిన్నస్వామికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తోంది.

## సూర్య విధానం నచ్చలేదు: రాబిన్ ఉతప్ప

సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో భారీ విజయం సాధించిన టీమ్‌ఇండియా, రెండో మ్యాచ్‌లో 214 పరుగుల లక్ష్యఛేదనలో చతికిలపడింది. ఈ ఓటమికి ప్రధాన కారణాల్లో బ్యాటింగ్ ఆర్డర్‌లో అనూహ్య మార్పులు చేయడం కూడా ఒకటని మాజీ క్రికెటర్లు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా, మూడో స్థానంలో నిలకడగా ఆడే తిలక్ వర్మకు బదులు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను పంపడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సిరీస్ ప్రారంభానికి ముందే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మూడు నుంచి ఏడు స్థానాల వరకు ప్లేయర్లు ఎక్కడైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నాడు. అయితే, 2007 టీ20 ప్రపంచ కప్ విన్నర్, మాజీ బ్యాటర్ రాబిన్ ఉతప్ప ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆరంభంలో వికెట్లు పడినప్పుడు నిలకడగా ఆడే బ్యాటర్ అవసరమని ఆయన స్పష్టం చేశారు.



"సూర్యకుమార్ అనుసరిస్తున్న విధానం నాకు నచ్చలేదు. భారీ టార్గెట్‌ని ఛేదిస్తున్నప్పుడు ఉత్తమ బ్యాటర్లను బరిలోకి దింపాలి. మీరు పించ్‌హిట్టర్‌ను (దూకుడుగా ఆడే ఆటగాడిని) పంపితే, అతను చెలరేగి ఆడాలి. రెండో టీ20లో అలా వచ్చిన అక్షర్ పటేల్ 21 బంతుల్లో కేవలం 21 పరుగులే చేశాడు. అతను హిట్టింగ్‌కు ప్రయత్నించి ఔటైనా ఫర్వాలేదు. అక్షర్‌ను పంపాలని సూర్య తీసుకున్న నిర్ణయం నాకు నచ్చలేదు." అని ఉతప్ప విశ్లేషించారు. మొదటి లేదా రెండో ఓవర్‌లో వికెట్ కోల్పోయినప్పుడు నిలకడగా ఆడే ఆటగాడు అవసరమని ఉతప్ప నొక్కి చెప్పారు. "నాకు ఇక్కడ ఏదో తప్పుగా అనిపిస్తోంది. ఇది అలవాటుగా మారకముందే టీమ్‌ఇండియా దీన్ని సరిదిద్దుకోవాలి. మొదటి బ్యాటింగ్ చేసినా, లక్ష్యఛేదనకు దిగినా టాప్3 బ్యాటర్లను మార్చకూడదు. ఇవి కీలక స్థానాలు.


# సినిమా దశ

## 'మన శంకర వరప్రసాద్ గారు నుంచి' స్పెషల్ వీడియో

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'మన శంకర వర ప్రసాద్‌గారు'పై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రాన్ని అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంలో టాలీవుడ్ స్టార్ హీరో, విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితే, ఖచ్చితమైన రిలీజ్ డేట్‌పై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, 'మన శంకర వర ప్రసాద్‌గారు' మూవీ టీమ్ ఆయన అభిమానుల కోసం స్పెషల్ ట్రీట్ ఇచ్చింది. ఈ సందర్భంగా సినిమా నుంచి వెంకటేష్‌కు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌తో పాటు ఒక వీడియోను విడుదల చేశారు. ఈ స్పెషల్ పోస్టర్, వీడియో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి.




## 'అఖండ 2' కలెక్షన్స్ ఎంతంటే!



నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన తాజా చిత్రం 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. 2021లో ఘన విజయం సాధించిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్, డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం తొలిరోజు వసూళ్లపై నెలకొన్న ఆసక్తికి తెరదించుతూ, నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'అఖండ 2' చిత్రం ప్రీమియర్‌లతో కలిపి మొదటి రోజు ఏకంగా రూ. 59.5 కోట్లు వసూలు చేసినట్లుగా ప్రకటించారు. బాలకృష్ణ కెరీర్‌లోనే ఒక సినిమా తొలిరోజు ఈ స్థాయిలో వసూలు చేయడం ఇదే మొదటిసారని నిర్మాణ సంస్థ పేర్కొంది. బాలకృష్ణ పవర్ ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్, బోయపాటి శ్రీను మాస్ డైరెక్షన్ అభిమానులను ఆకట్టుకోవడంతో ఈ కలెక్షన్లు నమోదయ్యాయి.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..

04
ఆదివారం
13-12-2025
WWW.DASHANEWS.COM



## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి**

పోలీస్ సిబ్బంది విధివిధానాలపై అవగాహన కార్యక్రమం శనివారం కామేపల్లిలో నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించ డంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండ జాగ్రత్తపడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకో వాలన్నారు.ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులకు సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పిం చుకోవాలన్నారు.

## ఐదుగురు డ్రగ్స్ పెడ్లర్స్ అరెస్టు.



**టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్.**

**దశ, హైదరాబాద్:** హెచ్ న్యూ టీమ్, టాస్క్ ఫోర్స్, లంగర్ హౌస్ పోలీసుల జాయింట్ ఆపరేషన్లో డ్రగ్స్ పట్టుకున్నాము. ఆపరేషన్లో అంతర్రాష్ట్ర హాష్ ఆయిల్ నిందితుడు సహా మొత్తం 5 మంది అరెస్ట్ చేసామని హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ అన్నారు. నిందితుల వద్ద నుంచి హాష్ ఆయిల్ 5 కిలోలు, గంజాయి 5 కిలోలు స్వాధీనం చేసుకున్నాం. డ్రగ్స్ తరలించేందుకు ఉపయోగించిన బైక్ సీజ్ చేసాం. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల మొత్తం విలువ 70 లక్షలు ఉంటుందని అన్నారు. బాలాజీని అదుపులోకి తీసుకొని విచారించగా మాదాపూర్ లో వైకుంఠ రావుకు పంపించారని చెప్పారు. వైకుంఠరావు 2019 నుంచి హైదరాబాద్ లో కార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కుంఠ రావు ఒడిశా నుండి తక్కువ ధరకు గంజాయి, డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్ లో విక్రయిస్తున్నాడు. మొత్తం ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశాం. ఈ కేసులో డ్రగ్స్ తీసుకుంటున్న వంద మంది కన్జ్యూమర్లని గుర్తించాం. వైకుంఠ రావు పై గతంలో రెండు కేసులు ఉన్నాయి.. వైకుంఠ రావు కన్జ్యూమర్స్ అందరూ ఐటీ ఉద్యోగులు, విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. గుర్తించిన కన్జ్యూమర్స్ అందరిని రియాబిటేషన్ సెంటర్ కు పంపించి డ్రగ్స్ భారీ నుంచి బయటికి తీసుకొస్తాం. ప్రజలకు విజ్ఞప్తి డ్రగ్స్ కు సంబంధించి సమాచారం వస్తే పోలీసులకు అందించండి. వారిపై కేసు నమోదు చేసి చదపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రాహుల్ గాంధీకి రేవంత్ ఘన స్వాగతం

**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ వచ్చిన లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాహుల్ గాంధీ కి స్వాగతం పలికిన వారిలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## రేవంత్ హయాంలో ఇంటర్ విద్యకు మహర్ధశ.

**దశ, హైదరాబాద్;**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హయాంలోనే ఇంటర్విద్యకు మహర్దశ వచ్చిందని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్, ప్రభుత్వ జూనియర్లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్పి. మధుసూదన్ రెడ్డి అన్నారు. హై ద రా బా ద్ ఇం ట ర్మీ డి య ట్వి ద్య విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేండేండ్ల ప్రజా పరిపాలన పూర్తైన సందర్భంగా సీఎం రేవంత్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పరిపాలనలో ఇంటర్విద్యా పడకేసిందని ఎద్దేవ చేశారు. ఎప్పుడైతే రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన ప్రారంభమైందో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్ద్వారా 13వందల మంది అధ్యాపకులను 17 ఏండ్ల తరువాత జూనియర్కళాశాలలో నూతనంగా నియమించారని తెలిపారు. ఉచిత విద్య పేరుతోటి అటు ఫీజులు వసూలు చేయలేక పది సంవత్సరాలు సతమతమైన జూనియర్కళాశాలలకు కాలేజీ రెగ్యూలర్ ఫండ్మేనేజ్మెంట్కింద విద్యార్థులకు 8వేల నుండి 20వేల వరకు నెలకు ఇచ్చేటటువంటి ఏర్పాటును సీఎం చేశారని కొనియాడారు. బ్రిటిష్కాలం నుండి అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వ జూనియర్కళాశాలలను గుర్తించి 430 నుండి 326ను ఎన్నుకొని కళాశాల మౌళికవసతులు,మరమ్మత్తులు నిమిత్తం 56.16 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని వెల్లడించారు. మారుతున్న కాలానికి ధీటుగా సాంకేతక పరిజ్ఞానాన్ని ఉపయోగుంచుకోవడానికి వీలుగా ప్రతీ కళాశాలలో "డిజిటల్ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొద్యూర్మెంట్' నిమిత్తం 34 కోట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి ఇంటర్మీడియట్విద్యపై కనబరుస్తున్న చొరవను ప్రశంసిస్తూ రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బాటు విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు. విద్యమాత్రమే సమాజాభివృద్ధికి దోహదం చేస్తుందని సీఎం చిత్తశుద్ధి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ ఇంటర్విద్యకు పూర్వవైవం సంతరించుకుంటుందని తెలంగాణ ఇంటర్విద్యా జేఏసీ ఆశాభావం వ్యక్తం చేసింది.

## పంచాయితీల్లో పట్టు నిరూపించుకున్న గులాబీ

**మొదటి పేజీ తరువాయి**

మద్దతుదారులు గెలిచినట్లు స్పష్టం అవుతోంది. అయితే సర్పంచ్ ఎన్నికలను బీఆర్ఎస్ లైట్ తీసుకున్నప్పటికీ సెకండ్ ప్లేస్ నిలవడంతో గులాబీ లీడర్లు హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.లోకల్ లీడర్లు, బీఆర్ఎస్ క్యాడర్ ఫైట్ చేసి గెలిస్తేనే రెండోస్థానంలో నిలిచామని.. పార్టీ పరంగా తాము సీరియస్గా తీసుకుని.. ప్రచారం, అభ్యర్థుల ఎంపిక మిగతా విషయాలన్నింటిపై ఫోకస్ పెడితే.. తమకు కూడా అధికార పార్టీతో సమానంగా ఫలితాలు వచ్చేవని లెక్కలు వేసుకుంటోందట కారు పార్టీ. కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు తీర్పు ఇచ్చారని కూడా బీఆర్ఎస్ లీడర్లు చెప్పుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక ఎటొచ్చి బీజేపీ పరిస్థితే గమ్మత్తుగా తయారైందట. కనీసం థర్డ్ ప్లేస్లో కూడా నిలవకపోవడం ఆ పార్టీకి మింగుడు పడటం లేదట.ఇండిపెండెంట్ల కంటే బీజేపీ గెలిచిన స్థానాలు చాలా తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. 8 మంది ఎంపీలు, 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కూడా.. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో..కమలం పార్టీ చెప్పుకోదగ్గ ఫలితాలు రాబట్ట లేకపోయిందట. తమ నియోజకవర్గాల్లో పట్టు కోసమైనా..ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టి ప్రయత్నం చేయలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ ఈజ్ రైజింగ్..

# కమ్ జాయిన్ ద రైజ్..

**మొదటి పేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి గారు గోల్ చేసిన అనంతరం మెస్సీ మైదానంలోకి వచ్చారు. మెస్సీకి స్వాగతంగా క్రీడాభిమానుల హర్షధ్వానాలతో స్టేడియం దద్దరిల్లింది. మొదట ఫుట్ బాల్ టీమ్లకు చెందిన పిల్లలతో మెస్సీ కరచాలనం చేస్తూ సరదాగా గడిపారు. ఎగ్జిబిషన్ ఫుట్ బాల్ మ్యాచ్ అనంతరం మెస్సీ బృందాల వారిగా ఫుట్ బాల్ కిక్స్ ఇస్తూ పిల్లలతో ఆడారు.

స్టేడియమంతా కలియతిరుగుతూ క్రీడాభిమానుల్లో జోష్ను నింపారు. ఒకచోట కాకుండా స్టేడియం నలుమూల తిరుగుతూ ఫుట్ బాల్ను గ్యాలరీలోకి కిక్ చేస్తూ ప్రేక్షకులకు ఫుట్ బాళ్లను బహూకరించారు. మెస్సీతో పాటు రొడ్రిగో, సువారెజ్ లు సైతం అభిమానులను అలరించారు. వారు స్టేడియంలో అన్ని వైపుల తిరుగుతూ ఫుట్ బాల్ టీమ్లకు చెందిన పిల్లలతో బృందాల వారిగా రౌండప్ చేసి ఆడుతూ జోష్ నింపారు. 14 సంవత్సరాల తర్వాత భారత్లో అడుగు పెట్టిన ఈ అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ క్రీడాభిమానులను మెప్పించారు. మెస్సీ హైదరాబాద్ పర్యటన అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా సాగింది. మెస్సీతో పాటు హైదరాబాద్కు చేరుకున్న ఫుట్ బాల్ క్రీడాకారులు రోడ్రిగో డిపాల్ (అర్జెంటీనా), లూయిస్ సువారెజ్ (ఉరుగ్వే) లు, రేవంత్ రెడ్డి లు మైదానంలోకి దిగిన సందర్భంలో మెస్సీ.. మెస్సీ.. అంటూ స్టేడియం దద్దరిల్లింది.

చివరగా మెస్సీ పిల్లల టీముల వారిగా విడివిడిగా ఫోటోలు దిగారు. మెస్సీ చేతుల




మీదుగా ఆర్ఆర్ 9 టీమ్ గోట్ #GOAT కప్ను స్వీకరించింది. అలాగే అపర్ణ ఆల్ స్టార్స్ టీమ్ రన్నరప్ కప్ అందజేశారు. అర్జెంటీనా టీమ్ 10వ నంబర్ జెర్సీని మెస్సీ స్వయంగా రేవంత్ రెడ్డి గారికి, రాహుల్ గాంధీ గారికి అందజేశారు.

ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్కు ముందు మ్యూజిక్ కన్సర్ట్, అద్భుతమైన లేజర్ షోతో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ నాటు నాటు... పాటతో అభిమానులను అలరించారు. గాయకురాలు మంగ్లీ పాటలతో అభిమానుల్లో జోష్ నింపారు. ప్రతాప్ రాణా ప్రత్యేకంగా కంపోజ్ చేసిన పాటను లియోనెల్ మెస్సీ కోసం అంకితం చేశారు.

భారత్ పర్యటన, అభిమానులు చూపిన ఆదరణ తనకెంతో ఆనందం కలిగించిందని మెస్సీ వ్యాఖ్యానించారు. తెలంగాణకు స్వాగతం, తెలంగాణ ఈజ్ రైజింగ్.. కమ్ జాయిన్ ద రైజ్... అంటూ ముఖ్యమంత్రి




మెస్సీ బృందాన్ని ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాభిమానులకు మెస్సీ బృందం అభివాదంతో కార్యక్రమం ముగిసింది.

విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట

## పాయిజన్ 2047

**మొదటి పేజీ తరువాయి**

**ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. సుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్ కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేదని అన్నారు. ఫుట్బాల్ ఆడడంలో సీఎం బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.5 కోట్లతో స్టేడియం కట్టించుకున్నాడు. 100 కోట్లు ఖర్చుపెట్టి ఫుట్బాల్ ఆడడం ఎందుకు రేవంత్ రెడ్డి? ఆ డబ్బుతో ఒక పూట కడుపునిండా అన్నం విద్యార్థులకు పెట్టలేవా? నీ కబ్జాలకు, నీ సోకులకు, నీ కమిషన్లకు టైం సరిపోవడం లేదు.. ఇంక నువ్వు విద్యార్థులను ఎలా పట్టించుకుంటావు. 61 సార్లు ఢిల్లీకి పోవడానికి టైం ఉంది కానీ ఆసుపత్రి పాలయిన విద్యార్థులను పరామర్శించడానికి టైం లేదా. ఆరు గ్యారెంటీలకు నాది జిమ్మెదారి అన్న రాహుల్ గాంధీ ఎటు పోయిండు? ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42% రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్ బాల్ చూడడానికి వస్తున్నాడన్నారు.**




## గ్రేటర్ లోపునర్విభజన లొల్లి..

**మొదటి పేజీ తరువాయి**

300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్లో 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్ధంగా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్ బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయంలోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్ను అధికారులు గుర్తించి పేర్కొనడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటున్నారు పలువురు కార్పొరేటర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు..? ఏ వార్డు వైశాల్యం ఎంత.? అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలను ఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. డీలిమిటేషన్ గందరగోళానికి ప్రభుత్వం ఎలా ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి మరి.

## తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

**దశ, హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది.ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా చెల్గల్, వనపర్తి జిల్లా నాగవరం శివార్ లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. కేంద్రీయ విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది.నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎంశ్రీ పాఠశాలల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతాల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి కీలక నిర్ణయాలపై కూడా చర్చించారు.




Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.